విద్యార్థులు గజగజ..

- పని చేయని నీటిశుద్ధి, వేడినీటి యంత్రాలు
- ఇబ్బంది పడుతున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



పని చేయని శుద్ధజల యంత్రం



ఉమ్రి (బి) ఆశ్రమ పాఠశాలలో శిథిలావస్థకు చేరిన వేడినీటి యంత్రాలు

గుడిహత్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు చలికి గజగజ వణుకుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చల్లని నీటితో స్నానం చేస్తున్నారు. దీనికి తోడు ఆయా ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన శుద్ధజల యంత్రాలు పాడవడంతో మంచినీరు అందక బోరు బావి నీటినే తాగుతున్నారు. వీటిని తాగడంతో జలుబు, జ్వరాల బారిన పడి ఇంటిబాట పడుతున్నారు.

– గుడిహత్నూర్

కష్టమైనా తప్పడం లేదు



ఉదయం చలి బాగా ఉంటోంది. స్నానానికి నీళ్లంటే మరీ చల్లగా ఉంటున్నాయి. అయినా తప్పనిసరి పరిస్థితుల్లో స్నానం చేస్తున్నాం. సార్లకు కూడా మాకష్టాలు తెలుసు. కానీ వారుకూడా ఏమీ చేయలేక పోతున్నారు.

– కస్పె గౌరి, పదో తరగతి, ఉమ్రి(బి) గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల

జ్వరాలు వస్తున్నాయి



ఉదయం చన్నీటి స్నానం, తాగడానికి బోరుబావి నీరే ఆధారం. తరుచూగా అనారోగ్యానికి గురవుతున్నాం. దీంతో చదువులకు అంతరాయం కలుగుతోంది. నీటిశుద్ధి యంత్రాలు పని చేయడం లేవు. ఇవి పని చేస్తే బాగుంటుంది.

– మస్కే సంఘర్ష, పదో తరగతి, ఉమ్రి (బి) గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల

కనీస సౌకర్యాలు కరువు..

ఆదివాసీ, గిరిజన విద్యార్థుల్లో అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయాలతో ఆశ్రమ పాఠశాలను నిర్మించింది. కానీ అందులో కనీస సౌకర్యాలు కల్పించలేదు. దీంతో అక్కడ చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇబ్బందుల మధ్య ఉండలేక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. కొందరూ చదువు మధ్యలోనే మానేస్తున్నారు. దీంతో ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే వారి సంఖ్య ప్రతిఏటా తగ్గుతూ.. వస్తోంది.

పని చేయని వేడినీటి యంత్రాలు..

మండలంలోని మారుమూల ఉమ్రి(బి)లో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గతంలో 480 వరకు విద్యార్థులు ఉండగా.. ప్రస్తుతం కేవలం 138 మంది బాలికలు మాత్రమే చదువుకుంటున్నారు. అలాగే తోషంలోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 375 మంది బాలురు విద్యనభ్యసిస్తున్నారు. ఉమ్రి (బి)లోని బాలిక ఆశ్రమ పాఠశాలలో ఐదేళ్ల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి సోలార్ ఆధారిత వేడినీటి యంత్రాలు ఏర్పాటు చేశారు. కానీ ఇవికొద్ది రోజులకే చెడిపోయాయి. తర్వాత వీటి నిర్వహణ సరిగా లేక శిథిలావస్థకు చేరాయి. నీటి శుద్ధి యంత్రాల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. తోషం ఆశ్రమ బాలుర పాఠశాలలో అసలు వేడినీటి యంత్రాలే లేవు. ఉన్న శుద్ధ జల యంత్రం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో విద్యార్థులు బారుబావి నీటిని తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

జిల్లాలోని ఆదివాసీ గిరిజన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆయా గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు. నీటిశుద్ధి యంత్రాలు, వేడినీటి యంత్రాలు పని చేయకపోయినా.. మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గజగజ వణికే చలిలో చల్లటి నీటితోనే స్నానం చేస్తున్నారు. ఇకనైనా ఐటీడీఏ పీవో ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

సొంతింటి కల నెరవేరుస్తాం

ఆదిలాబాద్‌రూరల్: పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని ఆదిలాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ అన్నారు. గురువారం మావల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలకు చేసిందేమీలేదన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించి, మళ్లీ ఓట్లు అడిగిందుకు వస్తున్నాడని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే నిధులను దారి మళ్లించాడని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘుపతి, గంగారెడ్డి, కేపీ భార్గవ్, దారట్ల జీవన్, చిలుకూరి జ్యోతిరెడ్డి, రవిరెడ్డి, సతీష్, భుమేష్, రాజేశ్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి..

ఆదిలాబాద్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పలువురు బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో అవినీతిని నిర్మూలించడమే బీజేపీ లక్ష్యమన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చిచ్దరి ఖానాపూర్‌లో వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వారి అవస్థలు ఎమ్మెల్యేకు పట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మయూర్‌చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఓటు వేయాలని కోరుతున్న పాయల్ శంకర్

బీజేపీలో చేరికలు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని లింగోజితండా, హనుమాన్‌నగర్‌కు చెందిన యువకులు, ఆటో యూనియన్ నాయకులు గురువారం బీజేపీలో చేరారు. వారికి మాజీ ఎంపీ, బీజేపీ అభ్యర్థి రాథోడ్ రమేశ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధికి ఆకర్షితులై యువత పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కొండేరి రమేశ్, మండల అధ్యక్షుడు కొలిపాక రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, కొమ్ము రాంచందర్, లింగాగౌడ్, రాజేశ్వర్, సీశ్, దేవిదాస్, భుజంగ్ రావు పాల్గొన్నారు.

సంఘం నిర్ణయానికి కట్టుబడి పని చేయాలి

ఎదులాపురం: సంఘం నిర్ణయానికి కట్టుబడి పని చేయాలని ఆదిలాబాద్ వెల్డింగ్ ఓనర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జమీల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా తాఫీల్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా షేక్ రుక్నుద్దీన్, సంయుక్త కార్యదర్శిగా సుద్ధగోనెల సందీప్ గౌడ్, కోశాధికారిగా బండి స్వామిలను ఎన్నుకున్నామని తెలిపారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బేల: ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే కోరారు. గురువారం మండలంలోని మణియార్‌పూర్, మాంగ్రుడ్ గ్రామాల్లో ఉచిత న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఉచిత న్యాయ సలహాలు, సేవల కోసం ప్రజలు జిల్లా న్యాయ సేవా సంస్థను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిహారం చెక్కుల పంపిణీ


తాంసి: భీంపూర్ మండలంలోని పెన్‌గంగ నది పరివాహక ప్రాంతాల్లో పెద్దపులి దాడిలో మృతి చెందిన పశువుల సంబంధించిన పరిహారం చెక్కులు మంజూరయ్యాయి. గురువారం ఫారెస్ట్ సెక్షన్ అధికారి హైమద్‌ఖాన్ బాధిత రైతులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గంగయ్య, కరీం, బీట్ అధికారి సాయికుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

నార్నూర్: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్ అన్నారు. గురువారం మండలంలోని గుండాల తండా, గొండుగూడ, ఎస్సీగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. అభివృద్ధి, సంక్షేమానికే ప్రజలు ఓటు వేస్తారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కాంతరావు దుర్గే, సయ్యద్‌ఖాశీం, రాథోడ్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం


గుడిహత్నూర్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బోథ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వన్నెల అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని మాన్కాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ఆదివాసీలు మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బోథ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మాజీ ఎంపీటీసీ కొల్లూరి వినోద్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల రమేశ్, మెంగం నర్సయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కార్యకర్తలను కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త తుల అరుణ్, జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, ఎంపీపీ లక్ష్మీరాజేశ్వర్, కిసాన్‌సెల్ జిల్లా ప్రెసిడెంట్ మల్లేశ్, అంకతి రవీందర్, మల్లేపూల సత్యనారాయణ, బాలాజీ సోంటక్కె, చట్ల మహేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వన్నెల అశోక్

లక్ష్య సాధనకు కృషి చేయాలి


ఆదిలాబాద్‌టౌన్: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో ప్రతీ ఉద్యోగి లక్ష్య సాధనకు కృషి చేయాలని డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ సూచించారు. గురువారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ వివరాలు ఆన్‌లైన్ నమోదులో వెనుకబడ్డ వెల్‌నెస్ కేంద్రాల వివరాలు వెల్లడిస్తూ పనితీరు మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. బీపీ, మధుమేహ బాధితులను గుర్తించి మందులు అందేలా చూడాలన్నారు. గర్భిణుల నమోదు త్వరగా పూర్తయ్యేలా చూడాలని, టీకాల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. మూడో విడత ఎన్‌సీడీ కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో లాగిన్, పాస్‌వార్డ్ ఇచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, ఎన్‌సీడీ అధికారి శ్రీధర్, ఎన్‌హెచ్‌ఎం అధికారి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో నరేందర్

అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

ఎదులాపురం: అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్‌సింగ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కుమురం భీం భవనంలో వర్ధంతి సభను నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు వీరమరణం పొందారని, వారి త్యాగాలను స్మరిస్తూ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం వినోద్, సాయి కుమార్, అశోక్, శ్యాంసుందర్, రవి, వినోద్, గణేష్, అనిల్, రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జగన్‌సింగ్

‘బీజేపీ, కాంగ్రెస్‌తో ఒరిగేదేమీ లేదు’

కైలాస్‌నగర్: బీజేపీ, కాంగ్రెస్‌తో ప్రజలకు ఒరిగేదేమీ లేదని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మేనిఫెస్టో కరపత్రాలు అందజేసి కారు గుర్తు పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోవా రవి, కొండ గణేష్, రామేశ్వర్, మహేందర్, సంజయ్, విఠల్, విలాస్, రమణ బాయి, గోవర్ధన్ యాదవ్, సత్యనారాయణ గౌడ్, పర్వీన్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోకు విశేష ప్రజాదరణ

కైలాస్‌నగర్: బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోకు ప్రజల నుంచి ప్రజాదరణ లభిస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్ కాలనీకి చెందిన పలువురు యువకులు, మహిళలు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతిపక్షాల మాటలు ప్రజలరు నమ్మె పరిస్థితి లేదన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న నాయకత్వాన్ని బలపరిచేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధా న కార్యదర్శి అష్రఫ్, నాయకులు గణేష్ నాయుడు, సలీం, భోజారెడ్డి, శంకర్, ఇబ్బు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న జోగు ప్రేమేందర్

‘లింగాపూర్‌ను దత్తత తీసుకుంటా’

గుడిహత్నూర్: మండలంలోని లింగాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ అన్నారు. లింగాపూర్ గ్రామస్తులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గత ఎమ్మెల్యే దత్తత తీసుకున్నా.. ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆడే శీలా నివాసంలో మాజీ ఎంపీ గోడం నగేశ్ సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని వడ్డాడి గ్రామంలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ కన్వీనర్ అరుణ్ కుమార్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అనీష్, దాస్, కాంత్ రెడ్డి, లక్ష్మణ్, యశ్వంత్, గంగరాం పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఆడ పడుచులకు ఆత్మగౌరవం ఇచ్చిన బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలించాలని బీఆర్‌ఎస్ నాయకులు మోహరాజ్ అహ్మద్, గాడ్గే సుభాష్ అన్నారు. గురువారం గాంధీనగర్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో లోక శిరిష్‌రెడ్డి, పాండురంగ్, మాధవ్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇంటింటా బీఆర్‌ఎస్ ప్రచారం

నేరడిగొండ: మండలంలోని సావర్గం, పెద్ద బుగ్గారం, చిన్న బుగ్గారం, పట్ పటితండా, కుంటాల గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ని గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, గాదె శంకర్, ఉప్పు పోశెట్టి, జనార్దన్, సురేందర్ పాల్గొన్నారు.

బోథ్: తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బోథ్ జెడ్పీటీసీ సంధ్యారాణి అన్నారు. గురువారం మండలంలోని ధన్నూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. కాగా కనుగుట్ట గ్రామంలో ఆత్మ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

‘జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి’

ఇంద్రవెల్లి: మండలంలోని ఏమాయికుంట, గలియబాయితండా గ్రామాల్లో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, ఆత్రం ధర్ము, సుఫియన్, బాల్‌సింగ్, తోడసం హరిదాస్, రాథోడ్ రోహిదాస్, ఆరెల్లి రాందాస్, జాదవ్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ పట్టణ కేంద్రంలో ఎంపీపీ జైవంత్‌రావు, నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి. జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు రమేశ్, స్వామి, జావిద్, అతిక్, అబ్రార్, జుబేర్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షోభ పాలన

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌రూరల్: బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షోభ పాలన కొనసాగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జంబుల్‌ధరి, పిప్పల్‌ధరి, ఖండాల, లోహార, తిప్పా, హత్తిగుట్ట, మొలాల్‌గుట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలపై భారం మోపడం తప్పా సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదనిఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ గండ్రత్ రమేశ్, వైస్ ఎంపీపీ జంగు, ఆత్మ చైర్మన్ జిట్ట రమేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొమ్మ కంటి రమేశ్, కనక రమణ, సేవ్వ జగదీష్, మల్లేష్, భీంరావ్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ గ్యారంటీలను నమ్మొద్దు

ఎదులాపురం: కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మవద్దని బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ అన్నారు. గురువారం శంకరిగుట్ట, డ్రైవర్ కాలనీ, కొత్తకాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్, బీజేపీ దొందు దొందే అని, అవినీతి పార్టీలను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు చిలుక విలాస్, సోమన్న, అజయ్, రత్నాకిశోర్, మల్లేష్, గీతక్క, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులను నిలదీసిన గ్రామస్తులు

తాంసి: మండలంలోని వడ్డాడిలో గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్‌ఎస్ నాయకులను గ్రామస్తులు నిలదీశారు. తమ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ప్రచారాన్ని అడ్డుకున్నారు. మైనార్టీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఇప్పటివరకు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. మైనార్టీ రుణాలు అసలైన లబ్ధిదారులకు అందలేదని ఎంపీపీ భర్త శ్రీధర్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్‌లు సైతం పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ఎన్నికల ముగిసిన వెంటనే మైనార్టీ భవనం పూర్తి చేస్తామని నాయకులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, నవీన్, అరుణ్, భారత్, రాజు పాల్గొన్నారు.



వడ్డాడిలో నాయకులను నిలదీస్తున్న గ్రామస్తులు

క్లుప్తంగా

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

ఉట్నూర్‌రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్ అన్నారు. గురువారం ఎక్సైజ్‌స్టేషన్‌లో ఎన్నికల కోడ్ నుంచి ఇప్పటి వరకు పట్టుకున్న మద్యం, గంజాయి వివరాలను వెల్లడించారు. అక్రమ దందాలకు పాల్పడుతున్న 45మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 210 లీటర్ల గుడుంబా, 50 లీటర్ల లిక్కర్, 250 కేసీల బెల్లం, 5కేజీల పట్టికతో పాటు 356 గంజాయి మొక్కలు, 8 కేజీల ఎండు గంజాయి, ఒక బైక్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పత్తికి రూ.10 వేలు చెల్లించాలి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఎదులాపురం: పత్తి క్వింటాల్‌కు రూ.10వేల మద్దతు ధర చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం రూ.7,020 చెల్లిస్తుండగా, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మిగతా డబ్బులు కలుపుకొని రూ.10 వేలు ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, విత్తనాలు ధరలు అమాంతం పెంచి మద్దతు ధర మాత్రం పెంచలేదని మండిపడ్డారు. పత్తికి రూ.10 వేలు చెల్లించకుంటే ఓట్ల కోసం వచ్చే ఆయా పార్టీల నేతలకు నిలదీతలు తప్పవని హెచ్చరించారు. నాయకులు కుంటాల రాములు, అరుణ్‌కుమార్, కేశవ్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌ను ఆదరించండి

ఆదిలాబాద్‌రూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని కాంగ్రెస్ పార్లమెంట్ పరిశీలకురాలు శాంతికుమారి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస రెడ్డిని గెలిపించాలని కోరారు. గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని టికిడిగూడ, న్యూ చించుఘాట్, దివ్యగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఆరు గ్యారంటీల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ విభాగం ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి: ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాబార్డు ఎఫ్‌ఎల్‌సీ లోక రాం రెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ మెస్రం కోసేరావ్‌లు అన్నారు. గురువారం మండలంలోని దుబ్బగూడ గ్రామంలో బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతిఒక్కరికీ బ్యాంకు పొదుపు ఖాతా తప్పని సరిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అధికారి రంగనాథ్, సర్పంచ్ తుమ్రం లక్ష్మణ్, గ్రామ పటేల్ హనుమంత్‌రావ్ పాల్గొన్నారు.

మహాసభకు తరలిరండి

ఉట్నూర్‌రూరల్: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నవంబర్ 11న నిర్వహించి మాదిగల విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాంబ్లే బాలాజీ మాదిగ, దాసరి రాంప్రసాద్‌లు కోరారు. గురువారం మండలంలోని హస్నాపూర్‌లో సభ పోస్టర్ ఆవిష్కరించారు. శీతకాల పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పరుశురాం మాదిగ, దీపక్ మాదిగ, గైక్వాడ్ వినోద్ మాదిగ, సతీశ్ మాదిగ, దయానంద్ పాల్గొన్నారు.

సూరు వర్ధంతి విజయవంతం చేయండి

ఉట్నూర్‌రూరల్: కుమురం సూరు వర్ధంతిని విజయవంతం చేయాలని సూరు వర్ధంతి నిర్వహణ కమిటీ చైర్మన్ మడావి రాజేశ్వర్ కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈనెల 4న ఉట్నూర్ మండలంలోని దంతన్‌పల్లి కోలాంగూడలో వర్ధంతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టర్, ఐటీడీఏ పీవో, జిల్లా ఎస్పీ, ఉట్నూర్ డీఎస్పీలు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిడాం ధర్ము, కన్వీనర్ కుమ్ర రాజు, కొడప బాపురావు, ఆత్రం ముకుంద్‌రావు, కొడప నగేశ్, ఆత్రం భీంరావు, కొడప జంగు పాల్గొన్నారు.

టీడీపీకి రాజీనామా చేసిన భూమన్న

ఆదిలాబాద్ టౌన్: టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్ష పదవీకి, పార్టీ క్రియాశీల సభ్యత్వానికి భూమన్న రాజీనామా చేశారు. గురువారం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో పార్టీ మనుగడ కష్టమని భావించి పార్టీ వీడడం జరుగుతుందన్నారు.